# సారే జహాసే అచ్ఛా

-యం.డి.యస్థాన్

"ఏవండీ మీరింకా నిద్రపోతూనే ఉన్నారా? లేవండి అవతల అబ్బాయి వచ్చే టైమైపోతోంది" అంటూ హడావిడిగా భర్తను నిద్రలేపింది పార్వతమ్మ.

"అబ్బా... కొడుకు వస్తున్న ఆనందంలో రాత్రంతా నువ్వు నిద్ర పోలేదు. అత్యవసరంగా నా నిద్ర కూడా ఎందుకు చెడగొడుతున్నావు. వాడొచ్చేదానికి యింకా టైముంది కానీ నన్ను కొద్దిసేపు పడుకోనివ్వు" కళ్లు తెరవకుండానే చెప్పారు శివరావుగారు.

"మీ మొద్దు నిద్ర పాడుకాను! చెబితే అర్థం చేసుకోరేం? మీరు వెంటనే మార్కెట్టుకు వెళ్లి తాజా మునక్కాయలు,వంకాయలు తీసుకురండి. వాడు అమెరికాలో చప్పిడి మెతుకులు తిని వాడి నోరు పాడైపోయి ఉంటుంది. నేను చక్కగా మునక్కాయల సాంబారు, వంకాయ బజ్జి చేసి నా బుజ్జికన్నకు పెడతాను."

"మీ ఆడాళ్లకెప్పుడూ ముందు వచ్చిన భర్తకంటె వెనుక వచ్చిన పిల్లలే ఎక్కువ" చిరుకోపంగా అన్నారు శివరావు.

"చాల్లెండి పెద్ద చెప్పొచ్చారు. భార్యగా నేను మీకేం లోటు చేశానని? ముత్యాల్లాంటి ముగ్గురు పిల్లలను కనిచ్చానుగా" నిష్ఠూరంగా అందామె.

"ఆ... పెద్ద కనిచ్చావులే - ఏం లాభం? కూతురిని ఇంజనీరుకిచ్చి కట్టబెట్టి పూనాకు తరిమేశావు. పెద్ద చదువులు ఉద్యోగాలు అంటూ కొడుకులకు పెళ్లి చేసి విదేశాలకు తోలేశావు. ఇక ఇక్కడ మనకు ఎవరున్నారనీ?"

"ఇప్పుడేమైందనండి అలా బాధపడిపోతున్నారు? నా పిల్లలు రత్నాలండి. ఉన్న ఊర్లోనే కన్న తల్లిదండ్రులకు తిండి పెట్టేందుకు ఏడుస్తున్న ఈ రోజుల్లో - అంత దూరం ఉండి కూడా వాళ్ళు మనల్నెప్పుడూ మరచిపోలేదు. మనతో దూరమై ఉండలేకే కదా అబ్బాయి మనల్ని పిల్చుకెళ్ళడానికి వస్తున్నాడు."

"కొడుకుతో వెళ్ళి అమెరికా చూడొచ్చని నువ్వు ఆనంద పడుతున్నావు, అంతవరకూ బాగానే ఉంది కానీ శాశ్వతంగా అక్కడే ఉండిపోవాలన్న నీ నిర్ణయం మాత్రం నాకు నచ్చలేదు".

"ఎందుకనీ?"

"ఏమో పారు, ఈ ఊరు, ఈ దేశం విడిచివెళ్ళాలంటే నా మనస్సంగీకరించడం లేదు" విచారంగా అన్నారు.


"సంకుచితంగా మాట్లాడకండి, కూపస్థమండూకంలా ఉండకండీ. ఈ దేశమేనా మనది? ఈ ప్రపంచం మనదికాదా?"

"నీ అంత విశాల హృదయం నాకు లేదు పారు. మనం, మనదేశం, మన ఆచారాలు, మన సంస్కృతి, మన నాగరికతా వేరు. అక్కడకు వెళ్ళి మనం ఇమడలేమనిపిస్తోంది."

"మీరింకా పాతకాలంలోనే ఉన్నారు. మనం పాలలో మీగడలా వేరు కాకూడదండి, నీరులా కలసిపోవాలి" వేదాంతిలా అందామె.

భారంగా నిట్టూర్చి మంచం మీద నుంచి లేస్తూ అన్నారు శివరావుగారు.

"ఇన్నేళ్ళ మన కాపురంలో నేనెప్పుడూ నీ మాటను కాదనలేదు పారు. ఇక మీదట కూడా అనను. కానీ, ఒక మాట మాత్రం మరచిపోకు. సారే జహాసే అచ్ఛా హిందుస్తా హమారా.... అన్నాడో మహానుభావుడు. అది నువ్వు గుర్తు పెట్టుకుంటే చాలు" అంటూ బాత్‌రూమ్ వైపు నడిచారాయన.



మధ్యాహ్నం పన్నెండు గంటలప్పుడు ఇంటి కొచ్చాడు వినాయక్. కొడుకును చూస్తూనే పార్వతమ్మకు ఎక్కడలేని ఆనందం కలిగింది వినాయక్‌కు ఎదురెళ్ళి ఆప్యాయంగా తన రెండు చేతులతో కొడుకు చెంపలు నిమురుతూ....

"ఏంట్రా నాయనా యిలా చిక్కిపోయావూ?" అంది.

"నీమీది బెంగతో వాడు సరిగ్గా భోజనం చేయడం లేదంట పారు" నవ్వుతూ అన్నారు.

"చాల్లెండి మీకెప్పుడు వేళాకోళమే. తల్లీబిడ్డల అనురాగాన్ని మీరెప్పుడు అర్థం చేసుకున్నారని" కొప్పడిందామె.

శివరావుగారు మారు మాట మాట్లాడలేదు. ఆయనకు తెలుసు తన పిల్లలంటే ప్రాణం ఆమెకు. వాళ్ళు పక్కనుంటే ఆమె ఎప్పుడు తనను పట్టించుకోదు. ఆమె

ప్రవర్తనకు ఏమాత్రం బాధపడడతను. ఆమె ప్రేమను చూసి ముచ్చట పడుతుంటాడు.

కొడుకును తాను వండింది కొసరి కొసరి తినిపిస్తూ అది ఇది మాట్లాడుతూ ఉంది పార్వతమ్మ.

అతను అమెరికా విశేషాలు చెబుతుంటే అబ్బురంగా వింటోంది. మాటల సందర్భంలో వినాయక్ అన్నాడు.

"అమ్మా మనం ఎల్లుండి ఉదయానికల్లా ముంబాయిలో ఉండాలి. అక్కడి ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని ఆ మర్నాడే మనం అమెరికా వెళ్లిపోవాలి".

అమెరికా అనగానే ఆమె ముఖంలో కలిగిన ఆనందం శివరావు చూపు దాటి పోలేదు!.

"వెళ్లేముందు మనం అందరం తిరుపతి వెళ్ళి స్వామి దర్శనం చేసుకుని వెళ్దాంరా" అంది పార్వతమ్మ.

"మనకంత టైమ్ లేదమ్మా తిరుపతి వెళ్ళి దర్శనం చేసుకుని రావాలంటే ఎట్‌లీస్ట్ టూ డేస్ అయినా పడుతుంది".

"ఎట్లో మన ప్రయాణాన్ని రెండు రోజులు వాయిదా వేయి బాబు మనం మళ్ళీ మళ్ళీ ఇక్కడికి వస్తున్నామా - శాశ్వతంగానే కదా వెళ్ళిపోతున్నాము. వెళ్ళేముందు స్వామి దర్శనం చేసుకుంటే బాగుంటుందిరా" ఆశగా అంది.

శాశ్వతంగా అంటున్నప్పుడు ఆమె మనసు అప్రయత్నంగానే బాధపడింది. శివరావు తల్లీ కొడుకుల సంభాషణ మౌనంగా వింటున్నాడు తప్ప జోక్యం చేసుకోలేదు.

"కుదరదమ్మా నాకు వన్‌వీక్ లీవ్ దొరికేదానికి చాలా అవస్థపడాల్సొచ్చింది. ఇక చెప్పిన టయానికి మనం జాబ్‌లో జాయిన్ కాకపోతే కంపెనీ మనతో కాంట్రాక్ట్ రద్దు చేసుకుంటుంది. మనదేశంలోలాగ అక్కడ జరగదు. ఇక్కడ ఉద్యోగాలకి భద్రత ఉంటోంది అక్కడ కంపెనీ నియమాలకు లోబడే మనం పనిచెయాలి ఏమాత్రం తేడా వచ్చినా మనం ఉద్యోగం మీద ఆశ వదులుకోవాల్సిందే" తన నిస్సహాయతను వ్యక్తం చేశాడతను.

ఆమె మౌనంగా తలొంచుకుంది. తల్లి ముఖంలో బాధను చూసి వినాయక్ లేసొచ్చి ఆమె భుజాల చుట్టు చేతులు వేసి అన్నాడు "అమ్మా అంతగా కావాలంటే అమెరికాలో కూడా వెంకటేశ్వరస్వామి గుడుంది అక్కడ వెళ్దాంలే".


★ ★ ★

అనుకున్నట్టే నాల్గురోజుల్లో అమ్మా నాన్నను వెంటబెట్టుకుని అమెరికాకు వచ్చేశాడు వినాయక్.

స్వామిదర్శనం చేసుకోకుండా వచ్చామన్న

### ఫలించిన కల

ఎంత అభ్యుదయ భావాలు కల వ్యక్తికైనా... ఎంత ఆదర్శ వాదికైనా తన వరకూ వస్తే.... ఏదో.... అవ్యక్తమయిన ఆశ చోటు చేసుకుంటుంది. ఆ ఆశనే బయటి ప్రపంచం స్వార్థం అని పిలుస్తుంది. డైరెక్టర్ టి. కృష్ణగారు తన కొడుకు గోపీచంద్‌ని మోడల్ హీరోగా వెరైటీ పాత్రల్లో... అండర్ యాక్టింగ్‌తో తనకు ప్రత్యేకమయిన గుర్తింపుని సంపాదించే పాత్రల్లో హీరోగా ఎలివేట్ చేయాలని కలలుగన్నాడు. అయితే తన కలలు.... కలలుగానే మిగిలిపోయాయి ఆయన సంకల్పబలం గొప్పది గనుక... హీరోగా గోపీచంద్ తొలివలపు చిత్రం ద్వారా పరిచయం అవుతున్నాడు. భవిష్యత్తుని కాలమే నిర్ణయించాలి!



అసంతృప్తి తప్పా, పార్వతమ్మకు చాలా ఆనందంగా ఉంది.

శివరావుకైతే దేశాన్ని విడిచి వెళ్ళిపోవడమంటే ప్రాణం విడిచి వెళ్ళడమే, అన్నట్టుగా బాధపడిపోయాడు. కానీ తన భార్య ఆనందం కోసమని తనలోని బాధను తనలోనే దాచుకున్నాడాయన.

అమెరికాలోని పరిశుభ్రత పార్వతమ్మకు అమితంగా ఆకట్టుకుంది. మట్టి దిబ్బల్లాంటి ఇండియా రోడ్లకూ ఇక్కడి రోడ్లకూ అసలు పొంతనే లేదనుకుంది.

ఎత్తయిన కాంక్రీటు భవనాలు, చల్లని అక్కడి వాతావరణం దేనికీ అవస్థపడకుండా అన్నీ అందుబాటులో వుంచే అక్కడి ప్రభుత్వాలను మెచ్చుకోకుండా ఉండలేకపోయింది.

వీక్ ఎండ్‌లో న్యూయార్క్‌లోని దర్శనీయ స్థలాలన్నీ చూపించారు కొడుకు కోడలు. ఆ పది రోజుల్లో జీవితంలోని సగం ఆనందాన్ని అనుభవించేసినట్టూ అనిపించిందామెకు.

ముఖ్యంగా కొడుకు ఉన్న ఇల్లు చాలా బాగా నచ్చిందామెకు. అలాంటి ఇల్లు సినిమాల్లో కూడా చూసి ఎరుగదామె.

ఆ రాత్రి భోజనాల సమయంలో కొడుకుని అడిగింది "ఒరేయ్ అసలు అడగడమే మరచిపోయాను. అన్నీ సౌకర్యాలతో ఈ ఇల్లు ఇంత బాగుంది దీనికి బాడుగెంత?"

"మూడువందల డాలర్లు" అన్నాడు వినాయక్.

"మూడువందలా అంతేనా? మన ఊర్లో పాకకూడా రాదు కద్రా! ఏమైనా చాలా చౌకే" ఆశ్చర్యంగా అంది పార్వతమ్మ.

"మూడువందల రూపాయలు కాదత్తయ్య. మూడువందల డాలర్లు అంటే మన ఇండియన్ కరెన్సీలో చెప్పాలంటే దాదాపు పదిహేనువేలు" అంది కస్తూరి.

"అమ్మో పదిహేనువేలే...!" నోరు తెరిచేసింది పార్వతమ్మ.

"ఔనత్తయ్యా అందుకే నేను మీకు కంప్యూటర్ నేర్చుకోమంటున్నాను. అది నేర్చుకుంటే మీకు ఇలాంటి లెక్కలన్నీ తెలుస్తాయి. మీరు ఇంట్లో కూర్చునే షాపింగ్ చేయవచ్చు. ప్రొవిజన్ షాపు నుంచి మీకు కావాల్సి వస్తువులు క్షణాల్లో తెప్పించుకోవచ్చు. కెనడాలో ఉన్న మీ చిన్న కొడుకు కుమార్‌కు ఈ మెయిల్ పంపవచ్చు. అంతెందుకు కంప్యూటర్ మీ ముందుంటే ప్రపంచమంతా మీ ముందున్నట్టే!"

కోడలు చెప్పిందంతా శ్రద్ధగా విన్న పార్వతమ్మ- "నాకెందుకులేమ్మ అవన్నీ షాపింగు, ప్రొవిజన్స్ అవన్ని చూసుకోవడానికి నువ్వున్నావుగా" అంది.


"నెక్స్ట్‌వీక్ నుంచి నేను కూడా ఉద్యోగానికి వెళుతున్నానత్తయ్యా. ఇక్కడి ఖర్చులకు ఈయనొక్కడి సంపాదన చాలడం లేదు. అందుకని ఇంటిపనులు మీరు చూసుకుంటే నేను జాబ్ చేయవచ్చు" అసలు విషయం చెప్పింది కస్తూరి.

"అవునమ్మా నువ్వు కంప్యూటర్ నేర్చుకో నాన్నగారు డ్రైవింగు నేర్చుకుంటారు. ఇంటిపనులు నువ్వు బయటివి నాన్నగారు చూసుకుంటే మేము ఉద్యోగాలు చేసుకుంటాం" అన్నాడు వినాయక్.

"డ్రైవింగంటే నాకు చచ్చేంత భయంరా నా వల్లకాదు" చేతులెత్తేశారు శివరావుగారు.

"అలాగంటే ఎలా నాన్న అమెరికాలో నివసించాలంటే డ్రైవింగ్ నేర్చుకోవడం కంపల్సరి అవసరం. ఇక్కడి డ్రైవరును పెట్టుకోవడం మాటలు కాదు." నచ్చజెప్పాడు.

ఇక కొడుకు, కోడలు ఆడమన్నట్టు తాము



## ఎదురు చూసి.... ఎదురు చూసి

'నీవు రావు - నిదుర రాదు' అన్నట్లుంది కదూ ఈ పోజు. నిజమే! సల్మాన్ ఎప్పుడొస్తాడో ఏమో! ఏ అర్థరాత్రో వస్తే తనకేం ప్రోబ్లెమ్ లేదు. ఇప్పటికే ఫ్లాట్స్‌లో వాళ్ళు కథలల్లి మెగా సీరియల్స్ లెవల్లో ప్రచారం చేస్తున్నారు. అలాగని వద్దని చెప్పగలదా? లేదు! ధైర్యంగా రమ్మనగలదా? అదీ లేదు మరదే.... మనసు పారేసుకోవడమంటే. ఎంత 'ఐశ్వర్యా'నికి రాణి అయినా మనసు విషయంలో మామూలు మనిషిగానే స్పందించవలసిందే. అయిన్ ప్లస్ సల్మాన్‌ల ప్రేమ పురాణం ఎలా ముగియనుందో.

ఆడక తప్పదని శివరావుగారికి అర్థమైపోయింది.

చెప్పినట్టే వీళ్లకు నేర్పించాల్సింది నేర్పించేసి కస్తూరి జాబ్‌కు వెళ్ళిపోయింది. ఇక అక్కడి నుంచి శివరావు దంపతుల్లో యాంత్రికత మొదలైంది.

కొడుకూ కోడలు ఉదయాన్నే ఆఫీసులకు వెళ్ళిపోతారు. శివరావుకు అస్సలు కాలక్షేపం అయ్యేదికాదు ఇంటిపనుల్లో భార్యకు చేదోడుగా ఉంటున్నాడు.

ఆరోజు వినాయక్, కస్తూరిలు ఆఫీసుకు వెళ్ళిపోయిన తరువాత పూనానుంచి పార్వతమ్మ కూతురు విజయలక్ష్మి ఫోన్ చేసింది.

"అమ్మా దీపావళి వస్తుంది కదా పండుగకు మీరందరూ ఇక్కడికి రండి అందరము హాయిగా పండుగను సెలబ్రేట్ చేసుకుందాం. ఒకవేళ అన్నయ్య వదినలకు వీలు కాకపోతే మీరన్నా రండి" అంది.

"లేదమ్మా మాకు కూడా రావడం కుదరదు. మేము నీదగ్గరకు వస్తే ఇక్కడ అన్నయ్య వదినలకు కష్టం" అంటూ తప్పించుకుంది పార్వతమ్మ.

"అదేమిటి పారు. అమ్మాయి అంత ప్రేమగా పిలిస్తే రానని చెప్పేశావు?" అడిగారు శివరావు.

"ఎందుకండీ మనం మళ్ళీ ఇండియా వెళ్ళాలి. దీపావళిని ఇక్కడే చేసుకుందాం అంతగా అది మనల్ని చూడాలనుకుంటే అదే వస్తుందిలెండి".

"అది కాదు పారు.." అంటూ శివరావుగారు ఏదో చెప్పబోయారు కానీ పార్వతమ్మ వినిపించుకోలేదు.

★ ★ ★

పండుగ రోజుకూడా ఆఫీసులకు బయలుదేరడానికి తయారవుతున్న కొడుకూ కోడలను చూసి నివ్వెరపోయింది పార్వతమ్మ.

"అదేమిట్రా పండగపూట కూడా ఆఫీసులా?" అడిగింది.

"అమ్మా పండుగలకు పబ్బాలకు శలవులిచ్చేదానికి ఇది ఇండియా కాదు".

"సరేలే వచ్చేటప్పుడు టపాసులన్నా తీసుకుని త్వరగా వచ్చేయ్యండి. సాయంత్రం సరదాగా కాలుద్దాం. మనం ఎక్కడున్నా మన సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు మరచిపోకూడదు" అంది.

"ఇదంతా ఇక్కడ కుదరదత్తయ్యా. ఎయిర్ పొల్యూషన్ సౌండ్ పొల్యూషన్ చేయకూడదని ఇక్కడ చట్టాలున్నాయి దాన్ని అతిక్రమిస్తే శిక్ష తప్పదు" కస్తూరి అంది.

అమెరికా అంటే ఇదా? ప్రపంచమంతా ప్రజాస్వామ్యానికీ, స్వాతంత్ర్యానికీ తలమానికం అని చెప్పే ఈ దేశంలో పండుగ చేసుకునే స్వేచ్ఛ కూడా లేదా?

నవ్వొచ్చింది పార్వతమ్మకు. ఆమెకు ముందు నుంచి దీపావళి పండుగంటే చాలా ఇష్టం. ఆరోజు చిన్నపిల్లలా మారిపోయి కేరింతలు కొడుతూ టపాసులు కాలుస్తుందామె.

కూతురు పండుగకి రమ్మని పిల్చినా వెళ్ళలేదు. అమెరికాలో దీపావళి చేసుకుంటానంటు గొప్పలకు పోయింది పైగా పండుగ తరువాత ఇండియాలోని తమ బంధువులకు ఫోను చేసి ఇక్కడ తాము ఎంత ఘనంగా పండుగను చేసుకున్నది చెప్పాలని ఆశపడింది.

మూగగా ఉండిపోయిందామె. భారతీయులంతా కులమతాల కతీతంగా ఎంతో సంబరంగా జరుపుకునే దీపావళి పండుగనాడు తమ ఇల్లు వెల వెల బోతుంటే ఆమెకు చాలా బాధనిపించింది.

ఇక ఆమెలో అంతర్మధనం మొదలైంది. తొలిసారి అమెరికా బ్రతుకుమీద అసహ్యం కలగసాగింది. అందరూ అబ్బురంగా చెప్పుకునే అమెరికాలో బ్రతకవచ్చు కానీ, జీవించలేమని అర్థం అయిందామెకు.

ఏ మనిషికీ మరో మనిషితో మనసు విప్పి మాట్లాడుకునేంత తీరికుండదు. ఒక సరదా లేదూ సంతోషమూ లేదు. ఇరుగు పొరుగు వారితో కబుర్లు లేవు. ఇక్కడ సమయాన్ని డాలర్లతో కొలవడం తప్ప మరో ధ్యాసే ఉండదు.

ఆప్యాయతకు అనురాగానికీ తావులేదిక్కడ. గొప్ప నాగరికులం అని చెప్పుకునే అమెరికా నాగరికత గొప్పతనం ఏమిటో పార్వతమ్మకు బోధపడసాగింది.

అదిగో సరిగ్గా అప్పుడే ఆమెకు పవిత్ర భారతదేశం గుర్తుకు వచ్చింది.

నిష్కల్మషమైన ఇక్కడి వారి ప్రేమాభిమానాలను తల్చుకుంది. చల్లని గాలినిస్తూ వంట్లో వేడిని నింపే ఏయిర్ కండిషనర్లు కన్నా, అమ్మ ప్రేమలా చల్లగా వీచే వేపచెట్టు చిరుగాలి స్పర్శ గుర్తుకు వచ్చింది.

చప్పని మినరల్ వాటర్ కన్నా తియ్యని గోదావరి నీళ్ళు గుర్తుకు వచ్చాయి.

నిత్యం నవ్యశోభతో కళకళలాడే ఆ తిరుమలేసుడు గుర్తుకు వచ్చాడు.

ఇక అక్కడ క్షణం ఒక యుగంలా అక్కడి గాలి విషంలా నేల నరకంలా తోచనారంభించిందామెకు!

సజల నయనాలతో భర్త వద్దకు వెళ్ళి - "ఏమండి మనం ఇక్కడినుంచి వెళ్ళిపోదాం" అంది.

"అదేమిటి అమెరికా, అమెరికా అంటూ ఉత్సాహంగా వచ్చి, అప్పుడే వెళ్ళిపోదాం అంటున్నావు" ఆమె భావాలను గమనిస్తూ - మరింత ఉడికించాలని అన్నారాయన.

"నాకెంతో ఇష్టమైన దీపావళి పండుగను జరుపుకునే స్వాతంత్ర్యం లేని ఇక్కడ నేనొక్క క్షణం కూడా ఉండలేను"

"పోనీ కెనడాలో ఉన్న చిన్న కొడుకు కుమార్ దగ్గరకు వెళ్దామా?" అమాయకంగా అడిగారాయన.

ఆమె తల అడ్డంగా ఊపింది.

"మరెక్కడికి పోదాం? ఈ ప్రపంచమంతా మనదే కదా? చెప్పు ఆస్ట్రేలియా, ఆఫ్రికా, చైనా, జపాన్..."

"ఆపండి!" అరిచిందామె.

అతను అల్లరిగా నవ్వాడు.

ఆమె అతని గుండెల మీద వాలి అంది... "మనం .... మనం మీరన్నారే సారే జహాసే అచ్ఛా అని ఆదేశానికి - అదే మన పవిత్ర భారతదేశానికి వెళ్ళిపోదాం" అంది.

అతను తృప్తిగా నిట్టూర్చి ప్రేమగా ఆమె నుదిట మీద చుంబించాడు. మరో రెండు వారాల్లో వాళ్ళు ఇండియాకు వచ్చేశారు.

❄